# పోగొట్టుకున్న సెల్‌ఫోన్లు బాధితులకు అందించిన అర్బన్ సిఐ రమేష్

**చిలకలూరిపేట రూరల్, పెన్ పవర్, ఆగస్టు 06**

చిలకలూరిపేట : పట్టణ పోలీస్ స్టేషన్ పరిధిలో పౌరులు పోగొట్టుకున్న 8 మొబైల్ ఫోన్లను పోలీసులు గుర్తించి, బాధితులకు తిరిగి అప్పగించారు. ఈ రోజు అర్బన్ పోలీస్ స్టేషన్ ఇన్‌స్పెక్టర్ పి. రమేష్ ఆధ్వర్యంలో జరిగిన ప్రత్యేక కార్యక్రమంలో ఫోన్లను బాధితులకు అధికారికంగా అందజేశారు. పోలీసుల ఈ కృషిని బాధితులు హర్షభరితంగా అభినందించారు. తమ విలువైన వస్తువులు తిరిగి లభించడం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ, పోలీసులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా ఇన్‌స్పెక్టర్ రమేష్ మాట్లాడుతూ, "ప్రజలు తమ వస్తువుల పట్ల జాగ్రత్తగా ఉండాలి. ఏదైనా పోగొట్టుకున్నపుడు వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వడం ద్వారా తిరిగి పొందే అవకాశం ఉంటుంది" అని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎస్సై చెన్నకేశవులు తదితర పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.



పెన్ పవర్
గుంటూరు । బాపట్ల । పల్నాడు

## గన్నవరంలో ప్రభుత్వ సంక్షేమ వసతి గృహాలను ఆకస్మిక తనిఖీలు చేపట్టిన

# రాష్ట్ర ఆహార కమిషన్ చైర్మన్ సిహెచ్ విజయ ప్రతాప్ రెడ్డి









**మచిలీపట్నం(పెన్ పవర్ ) ఆగస్టు 06**

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఫుడ్ కమిషన్ చైర్మన్ సిహెచ్ విజయ ప్రతాప్ రెడ్డి బుధవారం గన్నవరం మండలంలో పలు ప్రభుత్వ సంక్షేమ వసతి గృహాలను ఆకస్మిక తనిఖీలు చేశారు. సాధారణ తనిఖీల్లో భాగంగా ఆయన తన సిబ్బందితో ఉదయాన్నే నియోజకవర్గంలోని గన్నవరం ప్రభుత్వ సాంఘిక సంక్షేమ బాలుర వసతి గృహం, దావాజీ గూడెంలోని సాంఘిక సంక్షేమ బాలికల వసతి గృహం, గన్నవరం ప్రభుత్వ వెనుకబడిన తరగతుల బాలికల వసతి గృహం, అదేవిధంగా కళాశాల బాలికల వసతిగృహం, దావాజీ గూడెం సాంఘిక సంక్షేమ బాలికల మోడల్ వసతి గృహాలు సందర్శించి భోజన వసతులను పరిశీలించారు. ఈ క్రమంలో ఆయన వసతి గృహాల్లో ఉంటున్న బాల బాలికలతో ముఖాముఖి మాట్లాడి వారికి అందుతున్న భోజన వసతులపై వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా విద్యార్థులు సూచించిన అల్పాహారంలో మార్పులు చేస్తూ ఆదేశాలు జారీ చేశారు. వసతి గృహాల్లో వార్డెన్ల పనితీరు బాగుందని ఈ సందర్భంగా వారిని అభినందించారు. ఈ సందర్భంగా రాష్ట్ర ఆహార కమిషన్ చైర్మన్ మాట్లాడుతూ మధ్యాహ్న భోజన పథకము, అంగన్వాడీ వ్యవస్థ, సంక్షేమ వసతి గృహాలు, పీఎం మాతృ వందనం పథకం కింద కేంద్ర ప్రభుత్వం ఇస్తున్న మొదటి డెలివరీకి రూ. 5 వేలు, రెండవ డెలివరీకి ఆడపిల్ల అయితే రూ. 6 వేలు ఇచ్చే పథకాలను ప్రధానంగా ఫుడ్ కమిషన్ పర్యవేక్షిస్తుందన్నారు. గతంలో వసతి గృహాల్లో చాలా మంది విద్యార్థులు కొన్ని ఇబ్బందులు పడుతున్నారని, ఈ నేపథ్యంలో ఎక్కువగా వసతి గృహాలపై తనిఖీలు నిర్వహిస్తున్నామన్నారు. ప్రస్తుతం సమస్యలు ఒక్కటిగా పరిష్కారం అవుతున్నాయని, వసతి గృహాలు నిర్వహిస్తున్న వార్డెన్ లకు ప్రభుత్వం నుంచి రెమ్యూనరేషన్ కూడా గతంలో కంటే ఇప్పుడు కొంచెం పెరిగిందన్నారు. ప్రభుత్వం నుండి ఒక విద్యార్థికి నెలకు రూ. 14



వందలు వస్తున్నాయని, అదేవిధంగా ఇంటర్మీడియట్ కంటే పై చదువులు చదువుతున్న విద్యార్థులకు రూ. 16 వందలు వస్తున్నాయని తెలిపారు. వారంలో మూడు రోజులు చికెన్, ఆరు రోజులు గుడ్డు భోజనంలో విద్యార్థులకు అందించడం జరుగుతుందని, అదేవిధంగా సాయంత్రం స్నాక్స్, ఉదయం పాలు, రాత్రి ఫ్రూట్స్ మెనూ ప్రకారం విద్యార్థులకు అందించేలా చర్యలు తీసుకుంటున్నామన్నారు, రోజుకు ఒక్కో విద్యార్థికి దాదాపు రూ.47 ప్రభుత్వం కేటాయించిన డబ్బులలో మెనూ అడ్జస్ట్ కాక వార్డెన్లు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, వారి పెండింగ్ బిల్లుల చెల్లింపుకు చర్యలు తీసుకుంటామన్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు వసతి గృహాల్లోని విద్యార్థుల సంక్షేమం కోసం ఎంతో ఖర్చు చేస్తున్నాయని, బాగా చదువుకోవాలని సూచిస్తూ, ప్రతి విద్యార్థి ఒక ఉన్నత లక్ష్యాన్ని నిర్దేశించుకుని దాని సాధనకు కృషి చేయాలని వారికి ఉద్బోధించారు.



జిల్లా పౌర సరఫరాల అధికారి జి మోహన్ రావు, పౌర సరఫరాల సంస్థ జిల్లా మేనేజర్ టి శివరాం ప్రసాద్, సాంఘిక సంక్షేమ శాఖ ఉపసంచాలకులు షేక్ షాహిద్ బాబు, వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ అధికారి జి రమేష్, గిరిజన సంక్షేమ శాఖ అధికారి ఫణి ధూర్జటి, డీఈవో పీవీజే రామారావు, వివిధ వసతి గృహాల అధికారులు మొవ్వల ఇశ్రాయేలు ప్రకాష్, శోభ, జేవియన్ లక్ష్మి, డి ధనలక్ష్మి తదితరులు చైర్మన్ వెంట ఉన్నారు.

**బాపులపాడు మండలంలో అంగన్వాడి కేంద్రాలు, రేషన్ షాప్ తనిఖీ చేసిన ఏపీ ఫుడ్ కమిషన్ చైర్మన్..**

గన్నవరం పర్యటన అనంతరం ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర ఆహార కమిషన్ చైర్మన్ సిహెచ్ విజయ ప్రతాప్ రెడ్డి బాపులపాడు మండలం పెరికీడు గ్రామంలో టంకాల కళావతి నిర్వహిస్తున్న నిత్యవసర సరుకుల పంపిణీ కేంద్రం రేషన్ షాపును సందర్శించి తనిఖీ చేశారు. స్టాక్ రిజిస్టర్లు, అందిస్తున్న సరుకులు పరిశీలించారు. షాపు పరిధిలో ఎన్ని రేషన్ కార్డులు ఉన్నాయని, వారిలో వృద్ధులు ఎంతమంది వారికి రేషన్ హోమ్ డెలివరీ చేస్తున్నారా అని ఆమెను ఆరా తీశారు. తన పరిధిలో 463 కార్డులు ఉన్నాయని, వృద్ధులకు క్రమం తప్పకుండా ఇంటి వద్దనే నిత్యవసర సరుకులు పంపిణీ చేస్తున్నట్లు ఆమె చైర్మన్ కు వివరించారు. అనంతరం ఆయన మండలంలోని పెరికీడు, కానుమోలు గ్రామాలలోని అంగన్వాడి ప్రీ ప్రైమరీ స్కూల్స్ ను సందర్శించారు. అక్కడ ఆయన పిల్లల హాజరు రిజిస్టర్లు, గర్భిణి, బాలింతల పోషకాహార తదితర రికార్డులు, స్టాకు క్షుణ్ణంగా పరిశీలించి తనిఖీ చేశారు. పిల్లల కోసం వండిన ఆహారాన్ని రుచి చూసి సంతృప్తి వ్యక్తం చేశారు. అక్కడ నుండి ఆయన కానుమోలులోని నూకల వీర రాఘవయ్య జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చేరుకుని అక్కడ పదో తరగతి విద్యార్థులతో మధ్యాహ్నం భోజనం పథకం పై ముఖాముఖి మాట్లాడారు. భోజనం నాణ్యతపై ఆయన విద్యార్థులను ఆరా తీయగా రుచిగానే ఉంటుందని, గుడ్లు, చికెన్ పెడుతున్నారని తెలిపారు. పిల్లల్లో పోషకాహార లోపాన్ని నివారించేందుకు ఐరన్, పోలిక్ యాసిడ్, బి 12 తదితర విటమిన్లతో కూడిన బియ్యాన్ని పాఠశాలకు సరఫరా చేయడం జరుగుతుందని సంతృప్తిగా భుజించాలని సూచించారు. ఇంటి వద్ద కూడా ఆ బియ్యాన్ని వండినప్పుడు గంజిని వంచకుండా అన్నాన్ని ఇగుర పెట్టాలని వారి తల్లిదండ్రులకు తెలియ చెప్పాలన్నారు. జిల్లా పౌర సరఫరాల అధికారి జి మోహన్ రావు, పౌర సరఫరాల సంస్థ జిల్లా మేనేజర్ టి శివరాం ప్రసాద్, ఐసిడిఎస్ పిడి ఎంఎన్ రాణి, డీఈఓ పీవీజే రామారావు, సూపర్వైజర్ కే శాంతి శిరీష, సిడిపిఓ మంగమ్మ, అంగనవాడి కార్యకర్తలు జి రజినీ, వాణీ కుమారి తదితరులు చైర్మన్ వెంట ఉన్నారు.

## రామానుజ కూటం అక్రమంగా తొలగింపు -అక్రమనిర్మాణమం

**ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర బిజెపి అధ్యక్షులు పివిఎన్ మాధవ్ కి విన్నపము**

**పెన్ పవర్ బ్యూరో బాపట్ల ఆగస్టు 6:**

బాపట్ల పట్టణము, రథం బజారులో వున్న శ్రీ మాకర్లవారి రామానుజ కూటం ను గత ప్రభుత్వహయాంలో అక్రమముగా తొలగించినారు. ఆ ప్రదేశంలో దాతల ఆశయాలకు విరుద్ధంగా, దాతల వంశీకులను సంప్రదించకుండా, ఆర్కియాలజీ వారి అనుమతులు కూడా లేకుండా ఒక లాడ్జిని నిర్మాణము చేసియున్నారు. ఈ విధంగా ఒక దాతల ఆశయాలకు విరుద్ధంగా లాడ్జిని నిర్మించడం చట్ట విరుద్ధం. అంతేకాకుండా సదరు రామానుజ కూటమిని ఏకపక్షంగా దేవాదాయ శాఖ నందు విలీనం చేయటం కూడా. గతంలో వున్న కోర్టు జడ్జిమెంటు కూడా విరుద్ధం. ఈ విషయమై జిల్లా దేవాదాయ శాఖ అధికారులను సమాచార హక్కు చట్టం క్రింద వివరములను అడిగినా, ఏవేవో కారణాలు చూపి ఉద్దేశ్యపూర్వకంగా కాలయాపన చేయుచున్నారు. అంతే కాకుండా గతంలో 2021–22 సం?లలో బాపట్ల భావన్నారాయణ స్వామి దేవాలయం జీర్ణోద్ధరణ పేరుతో ఇబ్బడిముబ్బడిగా కోట్లలో భక్తుల వద్ద నుండి విరాళాల రూపంలో డబ్బు, బంగారం, వెండి వసూలు చేసి, ఇంతవరకు వాటి గురించి భక్తులకు లెక్కలు చెప్పకుండా జీర్ణోద్ధరణ కమిటీ వారు, వారి వెనుక ఉండి వసూలు చేసిన పెద్దలు ప్రజలను మోసం చేస్తున్నారు. సదరు విరాళాలు దుర్వినియోగం జరిగి ఉండవచ్చని భావన్నారాయణ స్వామి భక్తులు, దాతలు, బాపట్ల ప్రజలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. వీటన్నింటిపై ప్రశ్నించినా, అధికారులకు అర్జీలు ఇచ్చినా ఎటువంటి చర్యలు లేకుండా కొంత మంది గత, ప్రస్తుత అధికారులు, రాజకీయవేత్తలు అడ్డుకుంటున్నారేమో అనే భావన ప్రజలలో చర్చనీయాంశమైనది. కావున తమరు ఈ విషయమై తగు విధంగా స్పందించి బాధ్యులు ఏ ప్రభుత్వంలో వారైనా, గత ప్రస్తుత అధికారులు, రాజకీయ నాయకులు అయినా, వారిపై ప్రభుత్వం విచారణకు ఆదేశించే విధంగా చర్యలు గైకొనగలందులకు మనవి.



# చిలకలూరిపేట పురపాలక సంఘం మెప్మాలో ఏం జరుగుతుంది?

## డ్వాక్రా గ్రూపుల నుంచి ఆడిట్ పేరుతో 400 నుండి 500 వసూళ్లు





**చిలకలూరిపేట రూరల్, పెన్ పవర్, ఆగస్టు 06**

చిలకలూరిపేట: పట్టణంలో డ్వాక్రా గ్రూపుల మహిళలు తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. పురపాలక సంఘం పరిధిలోని మెప్మా విభాగంలో ఆడిట్ 400– 500 రూపాయలు మరియు పుస్తకాలు రాసినందుకు మరో 500 రూపాయలు ప్రతి ఒక్క గ్రూప్ డబ్బులు చెల్లించవలసిందేనా. పట్టణంలో సుమారు 2600లకు పైగా డ్వాక్రా గ్రూపులు ఉండగా, ప్రతి గ్రూపు నుంచి ఆడిట్ కోసం రూ. 400 నుంచి రూ. 500 వరకు వసూలు చేస్తున్నారని బాధితులు చెబుతున్నారు.

**గతంలో 250 రూపాయలు ఆడిట్ ఫీజ్ ఇప్పుడు మాత్రం 500**

గతంలో ఆడిట్ కోసం కేవలం రూ. 250 మాత్రమే తీసుకునేవారని, ఇప్పుడు ఒక్కసారిగా రేటు పెంచడంపై గ్రూపు సభ్యులు ఆందోళన చెందుతున్నారు. ఆడిట్ కాకుండా, గ్రూపులకు సంబంధించిన పుస్తకాలు రాయడానికి మరో రూ. 500 అదనంగా డిమాండ్ చేస్తున్నారని వారు వాపోతున్నారు. పేద మహిళల నుంచి డబ్బులు వసూలు చేస్తున్నారని విమర్శలు వెల్లువెత్తుతున్నాయి.

**అధికారులు దృష్టి పెట్టాలని విజ్ఞప్తి**

ఈ అక్రమ వసూళ్లపై అధికారులు, ఉన్నతాధికారులు తక్షణమే దృష్టి సారించి, విచారణ జరపాలని డ్వాక్రా గ్రూపుల సభ్యులు డిమాండ్ చేస్తున్నారు. పేదరికాన్ని నిర్మూలించే లక్ష్యంతో ఏర్పాటైన మెప్మా విభాగంలోనే ఇలాంటి జరగడం దురదృష్టకరమని వారు పేర్కొన్నారు. ఈ విషయంపై స్పష్టమైన ఆదేశాలు జారీ చేసి, బాధ్యులపై చర్యలు తీసుకోవాలని వారు కోరుతున్నారు.

# వేపకంపల్లి ఎంపీటీసీగా బోల్నేడి కనకదుర్గ శ్రీనివాసరావు ఏకగ్రీవ ఎన్నిక

### ఎన్నిక పత్రాన్ని అందించిన ఎన్నికల అధికారి సిద్ధ. లింగమూర్తి



**పెన్ పవర్ కారంపూడి ఆగస్టు 6**

కారంపూడి మండలం వేపకంపల్లి ఎంపీటీసీగా బోల్నేడి. కనకదుర్గ శ్రీనివాసరావు ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు ఎన్నికల అధికారి సిద్ధ. లింగమూర్తి బుధవారం తెలిపారు. వేపకంపల్లి ఎంపీటీసీగా పనిచేసిన కోకా. అక్కమ్మ అనారోగ్య కారణంతో మృతి చెండటంతో ఇక్కడ ఎన్నిక అనివార్యం అయింది. ఈ ఎన్నికకు సంబంధించి ఎన్నికల కమిషన్ నోటిఫికేషన్ జారీ చేయగా ఎంపీటీసీ స్థానానికి కనకదుర్గ, సామ్రాజ్యం అను వారు నామినేషన్ దాఖలు చేసారు. ఆ తరువాత సామ్రాజ్యం నామినేషన్ ను ఉపసంహరించుకోవడంతో ఎంపీటీసీగా బోల్నేడి. కనకదుర్గ శ్రీనివాసరావు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. గతంలో వైసీపీ చేతులో ఉన్న ఎంపీటీసీ స్థానం ఈసారి టీడీపీ ఏకగ్రీవంగా దక్కించుకుంది. కనకదుర్గ శ్రీనివాసరావుకు ఎన్నికల అధికారి లింగమూర్తి చేతుల మీదగా డిక్లరేషన్ పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఎంపీటీసీగా ఎన్నికైన కనకదుర్గ శ్రీనివాసరావు మాట్లాడుతూ తన విజయానికి సహకరించిన మాచర్ల శాసనసభ్యులు జులకంటి. బ్రహ్మానందరెడ్డి, కారంపూడి మండలంలోని తెలుగుదేశంపార్టీ నాయకులకు, ముఖ్యంగా వేపకంపల్లి టీడీపీ నాయకులు, కార్యకర్తలకు, ప్రజలకు వారు కృతజ్ఞతలు తెలిపారు. ఏకగ్రీవంగా ఎన్నికైన బోల్నేడి. కనకదుర్గ శ్రీనివాసరావు లకు టీడీపీ కూటమి నేతలు పంగులూరి. అంజయ్య, పంగులూరి. పుల్లయ్య, చప్పిడి. రాము, మండల టీడీపీ అధ్యక్షులు గోళ్ళ. సురేష్ యాదవ్, మునుగోటి. సత్యం, ఉన్నం. లక్ష్మినారాయణ, బోల్నేడి. కోటేశ్వరరావు, కారంపూడి పట్టణ టీడీపీ నాయకులు కటికల. బాలకృష్ణ, బొమ్మిన. శేషగిరి, తండా. మస్తాన్ జానీ, టీడీపీ నాయకులు కందిమల్ల. లక్ష్మయ్య, మల్లయ్య, బీజేపీ, జనసేన నాయకులు శుభాకాంక్షలు తెలిపారు.

# పారిశుధ్య పనులపై పర్యవేక్షణ ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవింద్ బాబు





**పెన్ పవర్ నరసరావుపేట ప్రతినిధి ఆగస్టు 6**

నరసరావుపేట శాసనసభ్యులు డాక్టర్ చదలవాడ అరవింద్ బాబు బుధవారం నాడు పట్టణంలోని గుంటూరు రోడ్ పరిసర ప్రాంతాల్లో పారిశుధ్య పనులను పరిశీలించారు. మున్సిపల్ కమిషనర్ జస్వంత్ రావుతో కలిసి పురవీధుల్లో పర్యటించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ, పట్టణంలో చెత్తాచెదారం పేరుకుపోకుండా ఉండేలా క్రమం తప్పకుండా పర్యవేక్షణ కొనసాగించాలని సూచించారు. నరసరావు పేట పట్టణ పరిశుభ్రంగా ఉండేందుకు మున్సిపాలిటీ సిబ్బందితో పాటు ప్రజల సహకారమూ అవసరమని, స్వచ్ఛతపై ప్రతి ఒక్కరూ బాధ్యతతో వ్యవహరించాలంటూ ఎమ్మెల్యే విజ్ఞప్తి చేశారు. ఇటీవల నరసరావుపేట మున్సిపాలిటీ స్వచ్ఛ సర్వేక్షన్ అవార్డుల్లో స్టార్ వన్ ర్యాంకు సాధించడం గర్వకారణమని, ఇది శానిటరీ సిబ్బంది శ్రమ ఫలితమేనని ఆయన ప్రశంసించారు. రాబోయే రోజుల్లో ప్రత్యేక కార్యాచరణ చేపడతామని, ఎలాంటి విమర్శలకూ లెక్కచేయకుండా అభివృద్ధిపై దృష్టిసారిస్తామని డా. చదలవాడ అరవింద్ బాబు స్పష్టం చేశారు. పట్టణ పారిశుధ్య సిబ్బందిని ఆత్మీయంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ అధికారులు టిడిపి కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# 50 వేల రూపాయల హోంగార్డుకు ఆర్థిక సహాయం

**చిలకలూరిపేట రూరల్, పెన్ పవర్, ఆగస్టు 06**

పట్టణ పోలీసులు, నరసింహారావు , అర్బన్ సీఐ రమేష్, మాస్టర్ చేతుల మీదుగా రోడ్డు ప్రమాదంలో గాయపడిన హోంగార్డు శ్రీనివాసరావుకు రూ. 50,000/- చెక్కును అందించారు. దాదాపు నెల రోజుల క్రితం శ్రీనివాసరావు విధి నిర్వహణలో భాగంగా రోడ్డు ప్రమాదంలో గాయపడ్డారు. ఈ విషయం తెలుసుకున్న సి.ఆర్. క్లబ్, శ్రీనివాసరావు చికిత్స నిమిత్తం ఆర్థిక సహాయం చేయడానికి ముందుకు వచ్చింది. ఈ ఆర్థిక సహాయాన్ని సి.ఆర్. క్లబ్ తరపున అందజేస్తున్నట్లుగా పోలీసులు తెలిపారు.



# పెట్రోలియం ఉత్పత్తుల సురక్షిత రవాణా కోసం మార్గదర్శకాలు







**పెన్ పవర్ నరసరావుపేట ప్రతినిధి ఆగస్టు 6**

జిల్లా పోలీస్ శాఖ ఆధ్వర్యంలో పెట్రోల్ బంకులు, గ్యాస్ డీలర్లతో అవగాహన సదస్సు బుధవారం నాడు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర డీజీపీ హరీష్ కుమార్ గుప్తా ఆదేశాల మేరకు, పల్నాడు జిల్లా పోలీస్ సూపరింటెండెంట్ కంచి శ్రీనివాసరావు నాయకత్వంలో నరసరావుపేటలోని జిల్లా పోలీస్ కార్యాలయ సమావేశ హాలులో పెట్రోలియం ఉత్పత్తులు (డీజిల్, ఎల్పీజీ, సహజ వాయువు) రవాణా సురక్షితంగా జరిగేందుకు తీసుకోవలసిన జాగ్రత్తలపై సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి జిల్లా వ్యాప్తంగా ఉన్న పెట్రోల్ బంకు యజమానులు, గ్యాస్ ఏజెన్సీ డీలర్లు హాజరయ్యారు. కార్యక్రమంలో రవాణా సమయంలో అనుసరించాల్సిన నియమాలు, ప్రమాద నివారణ చర్యలపై సూచనలు ఇచ్చారు. ఎస్పీ ముఖ్య సూచనలు చేశాను. చట్టాల ప్రకారం రవాణా నిర్వహణ తప్పనిసరి అని అన్నారు. లాంగ్ డ్రైవ్ లలో రెండు డ్రైవర్లు తప్పనిసరిగా ఉండాలి, డ్రైవర్ల వైద్య ఫిట్నెస్ పత్రాలు తప్పనిసరిగా పరిశీలించాలి, లోడ్, అన్ లోడ్ సమయంలో డ్రైవర్లకు విశ్రాంతి కల్పించాలి, జిల్లాలో గుర్తించిన 35 ప్రమాదకర ప్రాంతాల్లో ప్రత్యేక జాగ్రత్తలు బంకులు, ఏజెన్సీల వద్ద ప్రమాద సూచికా బోర్డులు ఏర్పాటు చేయాలి, మైనర్లకు వాహనాలు ఇవ్వకుండా అవగాహన కల్పించాలి, పల్నాడు జిల్లా పోలీసులు ప్రజల ప్రాణ భద్రత కోసం ఈ మార్గదర్శకాల అమలులో అన్ని చర్యలు తీసుకుంటున్నాం అని అన్నారు. ప్రతి ఒక్కరూ తమ బాధ్యతగా వాటిని పాటించాలని కోరుతున్నామన్నారు. ఈ కార్యక్రమంలో లీగల్ మెట్రాలజీ, (బి పి సి), (ఐ ఓ సి ఎల్) అధికారులతో పాటు వివిధ సంస్థల ప్రతినిధులు పాల్గొన్నారు. వారు అడిగిన సందేహాలకు సమగ్రంగా సమాధానాలు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో అడ్మిన్ ఎస్పీ జేవీ. సంతోష్, డీఎస్పీ ఎం. వెంకట రమణ, (మహిళా పోలీస్ స్టేషన్, నరసరావుపేట సబ్ డివిజన్), ట్రాఫిక్ సీఐ చ. లోకనాథం, బి పి సి జిల్లా సేల్స్ ఆఫీసర్ చంద్రకాంత్ నాయక్, (ఐ ఓ సి ఎల్) జిల్లా సేల్స్ ఆఫీసర్ సాయి ప్రకాష్, మోటారు వాహన పరిశీలకుడు ఎం.ఎల్. వంశీకృష్ణ, లీగల్ మెట్రాలజీ అధికారి అల్లూరయ్య, పల్నాడు జిల్లా పోలీసు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# సమర్ధవంతమైన ప్రజా నాయకురాలు గళ్ళా మాధవి

### జిల్లా జనసేన అధికార ప్రతినిధి ఆళ్ల హరి





**పెన్ పవర్, గుంటూరు, ఆగస్ట్ 06**

తన మీద ఎంతో నమ్మకంతో , విశ్వాసంతో రికార్డ్ స్థాయి మెజారిటీ ఇచ్చిన ప్రజల నమ్మకాన్ని నిలబెట్టుకునేందుకు గుంటూరు పశ్చిమ నియోజకవర్గ శాసనసభ్యురాలు గళ్ళా మాధవి ప్రతీ క్షణం ప్రజలతో మమేకమవుతూ ఎంతో కష్టపడుతున్నారని జిల్లా జనసేన అధికార ప్రతినిధి ఆళ్ళ హరి అన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, లోకేష్ ల ఆశీస్సులతో ఎమ్మెల్యేగా గెలుపొందిన మొదటి సంవత్సరంలోనే సమర్ధవఃంతమైన ప్రజా నాయకురాలిగా గళ్ళా మాధవి వినుతికెక్కారని కొనియాడారు. బుధవారం గళ్ళా మాధవి పుట్టినరోజు సందర్బంగా 22 వ డివిజన్ టీడీపీ అధ్యక్షుడు చింతకాయల వెంకట సాయి ఆధ్వర్యంలో జరిగిన జన్మదిన వేడుకలకు అయన ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆళ్ళ హరి మాట్లాడుతూ గెలిచిన క్షణం నుంచి ప్రజా క్షేత్రంలోనే ఉంటూ ఇటు నగరాభివృద్ధి , అటు సంక్షేమం రెండు కళ్లుగా ముందుకు సాగుతున్నారన్నారు. పదిహేను నెలల కాలంలోనే నియోజకవర్గం పరిధిలో వంద కోట్ల అభివృద్ధి పనులు చేపట్టడం గళ్ళా మాధవి సమర్ధవంతమైన నాయకత్వానికి నిదర్శనమన్నారు. అనతికాలంలోనే ఎవరూ ఊహించని స్థాయిలో అప్రహిటతంగా రాజకీయంగా దూసుకుపోతున్నారని పేర్కొన్నారు. ప్రజల ఆశీస్సులతో పాటూ... భగవంతుని ఆశీర్వాదాలు సదా గళ్ళా మాధవికి ఉండాలని ఆ దేవదేవునికి ప్రత్యేక పూజలు నిర్వహించినట్లు ఆళ్ళ హరి తెలిపారు. తొలుత శ్రీనివాసరావుతోటలోని శ్రీ వెంకటేశ్వర స్వామి దేవస్థానంలో గళ్ళా మాధవి దంపతుల పేరు మీద స్వామి వారికీ ప్రత్యేక అర్చన చేసారు. అనంతరం 60 అడుగుల రోడ్డు పీర్లచావిడి సెంటర్లో కేక్ కట్ చేసి బాణాసంచా కాల్చుతూ వేడుకలు నిర్వహించారు. వేడుకల్లో కూటమి నేతలు చింతకాయల నరసింహారావు, షేక్ నాగూర్ వలి, యర్రిబోయిన శ్రీనివాసరావు, మాబు సుభాని, షేక్ సుభాని, బీజేపీ బాబు, బద్రి నాగలక్ష్మి,వేముల పేరయ్య,లక్ష్మణ బాషా, గొట్టిపాటి రమేష్, షేక్ అబ్దుల్ కరీం,గంధం బాబ్జి , సుగ్గాల నగేష్ బాబు, బద్రిశెట్టి రాంబాబు, మల్లవరపు శ్రీధర్, కోలా మల్లికార్జునరావు, షేక్ అఖిల్, అడపా సుందరరావు, అనిమిశెట్టి రాజ్య లక్ష్మి, నెల్లూరు శ్రీనివాస రావు, దేశిబోయిన పోతురాజు, కొర్రపాటి శివ కుమార్, షేక్ అబ్దుల్ జిలానీ, షేక్ మస్తాన్ వలి, స్టూడియో బాలాజీ తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్ర వ్యాప్త మాజీ సైనికుల సమస్యలపై బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు మాధవ్‌ను కలిసిన మాజీ సైనిక సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు తాండ్ర సాంబశివరావు

**పెన్ పవర్ బ్యూరో బాపట్ల ఆగస్ట్ 6**

బాపట్ల పట్టణం పటేల్ నగర్ లోని బీజేపీ కార్యాలయంలో ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర బీజేపీ అధ్యక్షులు పి వి ఎన్ మాధవ్ ను కలిసి రాష్ట్ర వ్యాప్తంగా మాజీ సైనికులు మరియు మాజీ సైనికుల కుటుంబ సభ్యులు ఎదుర్కొంటున్న సమస్యలపై దృష్టి పెట్టీ పరిష్కరించే విదంగా చర్యలు తీసుకోవాలని రెప్రజంటేషన్ అందించిన ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర మాజీ సైనిక సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు తాండ్ర సాంబశివరావు.

**ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రంలో మాజీ సైనికులు ...:** ల్యాండ్ కోసం అప్లై చేసుకోవటానికి ఉన్నటువంటి మూడు సంవత్సరాల కాల పరిమితిని ఎత్తివేసి తన జీవిత కాలంలో ఎప్పుడైనా ల్యాండ్ కోసం అప్లై చేసుకోవటానికి వెసులుబాటు కల్పించాలి అని, ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రంలో లోని 26 జిల్లాలలో జిల్లా సైనిక్ వెల్ఫేర్ ఆఫీసులు సరిపడా ఉద్యోగస్తులతో పెట్టేలా చర్యలు తీసుకోవాలని, బాపట్లతో సహా, ప్రతి జిల్లా హెడ్ క్వార్టర్స్ లో సైనిక్ వెల్ఫేర్ ఆఫీసుల కొరకు, వార్ మెమోరియల్ కొరకు మరియు మాజీ సైనికుల ఆఫీసుల కొరకు స్థలాలు కేటాయించేలా చర్యలు తీసుకోవాలని, ఫారెస్ట్ డిపార్ట్మెంట్ మొదలగు వాటిలో ఉద్యోగాల కోసం వెలువడుతున్న నోటిఫికేషన్ లలో మాజీ సైనికులకు ఏజ్ రిలాక్సేషన్ ఇవ్వకపోవడం వలన అన్యాయం జరుగుతుంది అని, ఉద్యోగ అవకాశాలలో మాజీ సైనికులకు కేటాయిస్తున్న రెండు శాతం రిజర్వేషన్ లను పెంచి పది శాతం చేయాలి అని, సైనికుల మరియు మాజీ సైనికుల పిల్లల కు ఎదురు అవుతున్న స్థానికత్వ సమస్యను పరిష్కరించాలి అని, రేషన్ కార్డులు మాజీ సైనికులకు ఇవ్వాలి అని మరియు రేషన్ షాప్ లలో



మాజీ సైనికులకు కూడా రిజర్వేషన్ పద్ధతిలో కేటాయించాలి అని రెప్రజెంటేషన్ లో కోరినట్లు మాజీ సైనిక సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు తాండ్ర సాంబశివరావు తెలియ జేశారు. రాష్ట్రంలో ఉన్న మాజీ సైనికుల సమస్యలపై త్వరలో ప్రత్యేకమైన వర్క్ షాప్ నిర్వహించనున్నట్లు బిజెపి రాష్ట్ర అధ్యక్షులు పి వి ఎన్ మాధవ్ తెలిపినట్లు మాజీ సైనిక సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు తాండ్ర సాంబశివరావు తెలియ జేశారు. కార్యక్రమంలో బాపట్ల అసోసియేషన్ అధ్యక్షులు పుట్టా ఆదిశేషా రెడ్డి, ఉపాధ్యక్షులు చలికొండ వెంకట కృష్ణా రావు, జనరల్ సెక్రటరీ షేక్ మొహినుద్దీన్, రాష్ట్ర కమిటి గౌరవ సలహాదారులు సుంకర శేషగిరి రావు, బాపట్ల జిల్లా అసోసియేషన్ ఉపాధ్యక్షులు బాలా శివా రెడ్డి, సీనియర్ మాజీ సైనికులు తోట దుర్గా రావు, డి వెంకటేశ్వర్లు మొదలగు వారు పాల్గొన్నారు.

# దేశాయిపేటలో బాబు షూరిటీ మోసం గ్యారంటీ కార్యక్రమంలో పాల్గొన్న వెంకటేష్

**వేటపాలెం,పెన్ పవర్,ఆగస్టు 06**

బాబు షూరిటీ – మోసం గ్యారంటీ, రీకాలింగ్ చంద్రబాబు మేనిఫెస్ట్ కార్యక్రమంలో భాగంగా బుధవారం వేటపాలెం మండలం దేశాయిపేట పంచాయతీ లో జరిగిన బాబు షూరిటీ మోసం గ్యారెంటీ కార్యక్రమంలో జచీరాల నియోజవర్గ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి కరణం వెంకటేష్ బాబు పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి వేటపాలెం మండల పార్టీ అధ్యక్షులు సాదు రాఘవ, మాజీ మండల పార్టీ అధ్యక్షులు బొడ్డు సుబ్బారావు, నలమల దావీద్, బండికళ్ళ నరేష్, కరణ లచ్చారావు, మద్దులూరి సీతామహాలక్ష్మి, సర్పంచ్ కందేటి రమణ, ఉపసర్పంచ్ దంతం వెంకట సుబ్బారావు, బాలాబత్తిని నర్మదా ప్రశాంతి, ఖాదర్, పృధ్వి వెంకటేశ్వర్లు, జమ్మి ప్రసాద్ రెడ్డి, రాఘవరెడ్డి, హాలీ సాహెబ్ వేటపాలెం మండలం పరిధిలోని వివిధ హోదాల్లో ఉన్న నాయకులు వివిధ అనుబంధ విభాగాల అధ్యక్షులు మరియు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



# నేతన్నలకు ఉచిత విద్యుత్ అందించడం అభినందనీయం -మాచర్ల నాగరాజు

**భట్టిప్రోల, పెన్ పవర్ ఆగస్ట్,6:**



జాతీయ చేనేత దినోత్స వం సందర్భంగా నేతనాల కు రాష్ట్ర ప్రభుత్వం ఉచిత విద్యుత్ సంధించడం అభినందనీయమని తెలు గుదేశం పార్టీ నాయకులు మాచర్ల నాగరాజు అన్నారు. బుధవారం ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆగస్టు 7 నుంచి ఉచిత విద్యుత్ పథకానికి శ్రీకారం చేయ నున్న కుటమీ ప్రభుత్వానికి ఐలవరం,అద్దేపల్లి గ్రామాల నేతన్నల కుటుంబాల్లో వెలుగులు విరబూస్తాయన్నారు. కార్యక్రమంలో గ్రామ టిడిపి పార్టీ అధ్యక్షులు దీపాల శివ ప్రసాదు,టిడిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# జాతీయ చేనేత దినోత్సవ వేడుకలకు భారీ ఏర్పాట్లు

- చేనేత దినోత్సవ సభ ఏర్పాట్లను పరిశీలించిన ఎమ్మెల్యే కొండయ్య
- సభకు హాజరుకానున్న మంత్రులు, జిలాలోని ఎమ్మెలేలు .
- సభకు చేనేతలు పెద్ద ఎత్తున తరలివచ్చి జయప్రదం చేయాలనీ పిలుపు



**చీరాల, పెన్ పవర్, ఆగస్టు 06**

జాతీయ చేనేత దినోత్సవ సభకు చీరాల నియెజకవర్గంలోని చేనేత,అనుబంధ విభాగాలలో పని చేసే కార్మికులు పెద్ద ఎత్తున తరలికివచ్చి సభను జయప్రదం చేయాలనీ చీరాల ఎమ్మెల్యే మద్దులూరి మాల కొండయ్య పిలుపునిచ్చారు. ఈనెల 7వ తేదీ గురువారం చేనేత మాస్టర్ వీవర్స్ ఆధ్వర్యంలో చీరాల మండలం జాండ్రపేట బీవీ – బి ఎన్ హైస్కూల్ క్రీడా మైదానంలో జాతీయ చేనేత దినోత్సవ కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు ఎమ్మెల్యే కొండయ్య స్వష్టం చేశారు. ఈక్రమంలో సభ ప్రాంగణం ఏర్పాట్లను బుధవారం స్థానిక కూటమి నేతలతో కలసి అయన పరిశీలించారు. గురువారం నాలుగు గంటల నుంచి ప్రారంభం కానున్న చేనేత దినోత్సవ కార్యక్రమానికి ముఖ్య అతిథిలుగా మంత్రులు సబితా ,కొలుసు పార్ధసారధి ,డోలా వీరాంజనేయులు ,జిల్లాలోని పలువురు ఎమ్మెల్యేలు హాజరుకానున్నట్లు తెలిపారు .చేనేత వేడుకల సందర్భంగా చీరాల కుప్పడం చీర ఔనత్యాన్ని దశదిశలా చట్టిచేపడమై లక్ష్యంగా ముంచుకుసాగుతున్నామన్నారు. ఆయా కార్యక్రమాలకు చేనేతలు పెద్ద సంఖ్యలో పాల్గిని జయప్రదంగా చేయాలన్నారు. ఇక ఇదే క్రమంలో రానున్న సంవత్సర కాలంలో చీరాలలో చేనేతల కలకమారిన చేనేత పార్క్ ను సీఎం చంద్రబాబు చేత భూమి పూజ చేయిస్తానని పేర్కొన్నారు .అంతే కాకుండా నేత కార్మికుల అభివృద్ధికి అన్ని విధాలా తమవంతు బాధ్యతగా కృషి చేస్తామన్నారు .మరోవైపు చేనేత వేడుకల సందర్భంగా చీరాల కుప్పడం చీర ఔనత్యాన్ని దశదిశలా చట్టిచేపడమై లక్ష్యంగా ముంచుకుసాగుతున్నామన్నారు ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు పాల్గొన్నారు.

# సుపరిపాలన తొలి అడుగు కార్యక్రమంలో ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవింద బాబు

## గత వైసిపి చేసిన పాపాలు కుప్పలుగా పేరుకుపోయాయి

## కూటమి ప్రభుత్వం కులమతాలకు అతీతంగా సంక్షేమ పథకాల అందిస్తుంది

## ఐటీ కార్పొరేషన్ చైర్మన్ మన్నవ మోహన్ కృష్ణ







**పెన్ పవర్ నరసరావుపేట ప్రతినిధి ఆగస్టు 6**

గత వైసిపి ప్రభుత్వం హయాంలో చేసిన పాపాలు కుప్పలు కుప్పలుగా పేరుకుపోయి ఉన్నాయని నరసరావుపేట ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ అరవింద బాబు అన్నారు. మంగళవారం రాత్రి నరసరావుపేట మండలంలోని ఎలమంద పంచాయతీ చివారు గ్రామాలైన చీకటి కాలనీ, శ్రీనివాస గిరిజన కాలనీలలో జరిగిన సుపరిపాలన తొలి అడుగు కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఐటీ కార్పొరేషన్ చైర్మన్ మన్నవ మోహన్ కృష్ణ కూడా పాల్గొన్నారు. స్థానిక నాయకులు, గ్రామస్తులు ఎమ్మెల్యేకి ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ చదలవాడ మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ సహకారంతో సూపర్ సిక్స్ హామీలతో సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నామని తెలిపారు. గత వైసీపీ ప్రభుత్వంలో మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి, నరసరావుపేట ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాస్ రెడ్డిలు చేసిన అవినీతి, అక్రమాలను గుర్తు చేశారు. వారి పాపాలు కుప్పలు కుప్పలుగా పేరుకుపోయాయని ఆయన అన్నారు. కూటమి ప్రభుత్వం కుల, మత భేదాలు లేకుండా అర్హులందరికీ సంక్షేమ పథకాలు అందిస్తోందని అన్నారు. నరసరావుపేటలోని 9 సాంఘిక సంక్షేమ హాస్టళ్లలో ప్రభుత్వ, స్వచ్ఛంద సహకారంతో మౌలిక వసతులు కల్పించామని అన్నారు. విద్యార్థులకు పుస్తకాలు, బట్టలు, పెన్నులు, హాస్టళ్లలో ఫ్యాన్లు, ఇతర సౌకర్యాలు ఏర్పాటు చేసినట్లు వివరించారు. పెద్ద తురకపాలెంలోని ట్రావెల్ వెల్ఫేర్ హాస్టల్‌లో అనేక సదుపాయాలు కల్పించడం వల్ల 250 మంది విద్యార్థులు చేరినట్లు తెలిపారు. అదే విధంగా మంత్రి నారా లోకేష్ గురించి ప్రస్తావిస్తూ విద్యా వ్యవస్థలో సమూల మార్పులు తీసుకొచ్చి ఉత్తమ ఫలితాలు సాధించారని కొనియాడారు. ఈ సంవత్సరం పదో తరగతి, ఇంటర మీడియట్ పరీక్షల్లో 90 శాతానికి పైగా విద్యార్థులు 93% మార్కులతో అద్భుతమైన ఫలితాలు సాధించినట్లు తెలిపారు. ఈ విజయం విద్యారంగంలో కూటమి ప్రభుత్వం చేపట్టిన సంస్కరణల ఫలితమని అన్నారు. ఐటీ కార్పొరేషన్ చైర్మన్ మన్నవ మోహన్ కృష్ణ మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా ఐటీ రంగంలో చేపట్టిన కార్యక్రమాలను వివరించారు. రాష్ట్రంలో ఐటీ అభివృద్ధికి ప్రభుత్వం కట్టుబడి ఉందని, అనేక కొత్త ఐటీ కంపెనీలను ఆకర్షించి, యువతకు ఉద్యోగావకాశాలు కల్పించేందుకు చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. ఐటీ రంగంలో ఆంధ్రప్రదేశ్‌ను అగ్రస్థానంలో నిలపడానికి కృషి చేస్తున్నామని, ఈ దిశగా కొత్త ప్రాజెక్టులు, శిక్షణ కార్యక్రమాలు చేపడుతున్నామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక టీడీపీ నాయకులు కొట్ట కిరణ్ కుమార్, క్రాంతి మరియు గ్రామస్తులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# మ్మెల్యే గల్లా మాధవి వేడుకలు ఘనంగా నిర్వహించాము - రాచకొండ లక్ష్మయ్య



**పెన్ పవర్, గుంటూరు, ఆగస్టు.06.**

ఈరోజు గుంటూరు పశ్చిమ నియోజకవర్గ శాసనసభ్యురాలు మా సోదరి గలా మాధవి పుట్టినరోజు వేడుకలు శ్రీనగర్ 7/7 మా ఇంటి దగ్గర ఘనంగా నిర్వహించాము ఈ కార్యక్రమానికి రాష్ట్ర రజక కార్పొరేషన్ డైరెక్టర్ పరమేశ్వర్ 51 డివిజన్ ప్రెసిడెంట్ బొంతల సాయి జిల్లా బీసీ సెల్ అధికార ప్రతినిధి రాచకొండ లక్ష్మయ్య ఈసందర్భంగా మాట్లాడుతూ పశ్చిమ నియోజకవర్గం అభివృద్ధి చేయాలని సంకల్పంతో గెలిచిన దగ్గర నుంచి 2 వీలర్ మీద డోర్ టు డోర్ తిరిగి వారి సమస్యలు తెలుసుకొని కొన్ని వేల కోట్ల రూపాయలు నిధులతో రోడ్లు సైట్ కాలవలు వేయించడం జరిగింది సమస్య ఎక్కడ ఉన్న అక్కడ వెళ్లి బహిష్కరించే మార్గంలో ఈరోజు పశ్చిమ నియోజకవర్గ శాసనసభ్యురాలు మాధవి కృషి చేస్తున్నారు వారికి ఈరోజు జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించాము కార్యక్రమంలో పాల్గొన్నవారు 51 వ డివిజన్ సెక్రెటరీ రాజు బూతు కన్వీనర్లు గండికోట బాబు సాంబ తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు సాగిరి వెంకట్ శ్రీనివాస్ 39వ బూతు ఇన్చార్జి కోటపాటి ప్రభాకర్ జనసేన నాయకులు శంకర్ శెట్టి శ్రీనివాసరావు అర్జున్ రావు రవి పలువురు నాయకులు పాల్గొన్నారు.

# మాయాబజార్‌కు మహర్దశ ఎమ్మెల్యే నసీర్ అహ్మద్





**పెన్ పవర్, గుంటూరు, ఆగస్టు.06**

గుంటూరులోని మాయాబజార్ దశ తీరిగింది. ఎమ్మెల్యే నసీర్ ఆధ్వర్యంలో అర్ధ శతాబ్దానికి పైగా అభివృద్ధికి దూరంగా ఉన్న ఈ ప్రాంత రూపురేఖలు మారిపోయాయి. రూ.50 లక్షల విలువతో నిర్మాణం చేపట్టిన రోడ్డు, డ్రెయిన్ల పనులను ఎమ్మెల్యే నసీర్ బుధవారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నసీర్ మాట్లాడుతూ సుమారు 50 ఏళ్లుగా మాయాబజార్ ప్రాంతం అభివృద్ధికి దూరంగా ఉందని తెలిపారు. ఈ ప్రాంతంలో ప్రతి ఒక్కరూ కష్టపడి పనిచేసి ఉన్నతంగా ఎదిగిన వారేనని పేర్కొన్నారు. స్థానిక కార్పొరేటర్, నాయకుల సహకారంతో మాయాబజార్ అభివృద్ధికి కృషి చేస్తున్నామని చెప్పారు. వ్యాపార కేంద్రంగా ఉన్న మాయాబజార్ ప్రాంతంలో గతంలో కనీస వసతులు కూడా లేని దయనీయ స్థితి నెలకొందని పేర్కొన్నారు. తాము అధికారంలోకి వచ్చిన వెంటనే అన్ని ప్రాంతాలతోపాటు మాయాబజార్ అభివృద్ధికి ముందడుగు వేశామని తెలిపారు. ఈ క్రమంలో సుమారు రూ.50 లక్షలతో %్బు% రోడ్డు, డ్రెయిన్ నిర్మాణం చేపట్టామని వెల్లడించారు. కొందరు పనిగట్టుకుని విమర్శలు చేస్తున్నారని, వారంతా ప్రజల దృష్టిలో చరిత్రహీనులుగా మిగిలిపోతారని పేర్కొన్నారు. రోడ్డు నిర్మాణంతో ఈ ప్రాంతంలో అంబులెన్స్ లు, ఇతర వాహనాల రాకపోకలకు అంతరాయం లేకుండా ఉంటుందని చెప్పారు. రానున్న మూడేళ్లలో మాయాబజార్ రూపురేఖలు మార్చే విధంగా కృషి చేస్తామని ఈ సందర్భంగా వెల్లడించారు. కార్యక్రమంలో డిప్యూటీ మేయర్ సజీలా, డిప్యూటీ మేయర్ గౌస్, క్లస్టర్ ఇంచార్జ్ కొనకళ్ళ సత్యనారాయణ, డివిజన్ అధ్యక్షుల కుద్దూస్, జాదా, పెండ్యాల విజయ్ కుమార్, ఫారుక్, ఉస్మాన్, వసంతం శ్రీనివాస్, కోటేశ్వరరావు, శ్రీను, జండా సుభాని, ఫైమా, కృష్ణా బాజీ, ఫేదాయిత్ తదితరులు పాల్గొన్నారు.

# టీడీపీ కరీముల్లా ను మర్యాద పూర్వకంగా కలసిన ఓల్డ్ బ్యారెన్ వ్యాపారులు..

## ఎమ్మెల్యే ప్రత్తిపాటి దృష్టికి తమ సమస్యలు తీసుకెళ్లాలని విన్నపం..



**చిలకలూరిపేట రూరల్, పెన్ పవర్, ఆగస్టు 06:**

స్థానిక ప్రత్తిపాటి క్యాంపు కార్యాలయంలో వ్యవసాయ మార్కెట్ యార్డు కమిటీ చైర్మెన్ షేక్ టీడీపీ కరీముల్లా ను ఓల్డ్ బ్యారెన్ నగర్ వ్యాపారస్థులు మర్యాద పూర్వకంగా కలసి మాజీమంత్రి స్థానిక శాసన సభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు ఆశీస్సులతో చిలకలూరిపేట వ్యవసాయ మార్కెట్ యార్డ్ కమిటీ చైర్మన్ గా నియమితులైన షేక్ టీడీపీ కరీముల్లా ను ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మేము ఓల్డ్ బ్యారెన్ నగర్ లో గడిచిన 20 ఏళ్లుగా వ్యాపారం చేసుకుంటున్నామని వారి సమస్యలు విన్నవించుకొని మాజీమంత్రి స్థానిక శాసన సభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు దృష్టికి తీసుకెళ్లి మా సమస్యలను సానుకూలంగా పరిష్కరించే విధంగా చొరవ తీసుకోవాలని వారు కోరారు. దీనిపై మార్కెట్ యార్డు చైర్మన్ షేక్ కరీముల్లా మాట్లాడుతూ బ్యారెన్ నగర్ ఆవిర్భావం కావచ్చు ,బ్యారెన్ నగర్ వ్యాపారస్థులకు వ్యాపారం చేసుకునేందుకు తక్కువ వడ్డీతో బ్యాంక్ ద్వారా సబ్సిడీ రుణాలు మంజూరు చేయంచిన , బ్యారెన్ నగర్ లో మౌలిక సదుపాయాలు కల్పించిన తెలుగుదేశం పార్టీ నాయకులు, తెలుగుదేశం పార్టీ ప్రభుత్వం హయంలోనే జరిగిందన్నది మాతో పాటుగా పుర ప్రజలకు పుర ప్రముఖుల అందరికీ విదితమేనని.మరి ముఖ్యంగా మాజీ మంత్రి స్థానిక శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు గారు రెండున్నర ఏళ్లుగా బ్యారెన్ నగర్ అభివృద్ధికి ఎంతో కృషి చేశారో.అగ్ని ప్రమాదాలు సంభవించినప్పుడు కూడా పెద్ద మనస్సుతో ఏ విధంగా అందుకున్నారో మీతో పాటుగా పుర ప్రజలకు తెలుసు. తప్పకుండా మీ సమస్యను మాజీ మంత్రివర్యులు స్థానిక శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు గారి దృష్టికి తీసుకువెళ్తామని హరి భరోసా ఇచ్చారు.చైర్మెన్ నీ కలసిన వారిలో లెజెండ్ సుభాని, జే కృపారావు, అబ్దుల్ కలాం,పోతవరం సుభాని.షేక్ షమర్, నూరుద్దీన్. అబ్దుల్ ఉస్మాన్.ఎస్ కిషోర్.బి.దాసు.తదితరులు ఉన్నారు.

# ఆంధ్రప్రదేశ్‌లో శాస్త్ర సాంకేతిక రంగ బలోపేతానికి మద్దతివ్వండి టీడీపీ ఎంపీలు

## కేంద్ర మంత్రి జితేంద్ర సింగ్‌ను కలిసి టీడీపీ ఎంపీల వినతి








**పెన్ పవర్ నరసరావుపేట ప్రతినిధి ఆగస్టు 6**

ఆంధ్రప్రదేశ్‌లో శాస్త్ర సాంకేతిక రంగ అభివృద్ధికి అవసరమైన మౌలిక సదుపాయాలకు మద్దతు ఇవ్వాలని కోరుతూ, బుధవారం నాడు టీడీపీ ఎంపీలు లావు శ్రీ కృష్ణదేవరాయలు, దగ్గుమల్ల ప్రసాద్ రావు, బీదా మస్తాన్ రావు, సానా సతీష్, లక్ష్మీ నారాయణ కలిసి కేంద్ర శాస్త్ర సాంకేతిక శాఖ సహాయ మంత్రి డాక్టర్ జితేంద్ర సింగ్‌ను న్యూఢిల్లీలో కలిసి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఎంపీలు మంత్రి ని కోరిన ముఖ్య అంశాలు: ఆంధ్రప్రదేశ్‌ను వ్యూహాత్మక అంతరిక్ష కేంద్రంగా ప్రకటించాలి, శాస్త్రీయ పరిశోధనల కోసం మౌలిక సదుపాయాలను మరింత బలోపేతం చేయాలి, అనంతపురం మరియు సత్యసాయి జిల్లాల కోసం డోప్లర్ వాతావరణ రాడార్ ఏర్పాటు చేయాలి కోరారు. తూర్పుగోదావరి జిల్లాలో తక్కువ ఖర్చుతో కూడిన ఉపగ్రహ ప్రోగ్రాం కేంద్రం ఏర్పాటు చేయాలని, అమరావతిలో రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అభిప్రాయాలను తెలియజేస్తూ, రాష్ట్రాన్ని శాస్త్ర, సాంకేతిక రంగంలో అగ్రగామిగా తీర్చిదిద్దేందుకు క్వాంటం వ్యాలీ ఏర్పాటు చేస్తున్న అంశాన్ని కూడా మంత్రి కి వివరించారు. ఈ ప్రతిపాదనలు కేవలం రాష్ట్ర అభివృద్ధికే కాకుండా, భారతదేశ శాస్త్ర సాంకేతిక రంగంలో కూడా ఆంధ్రప్రదేశ్‌ను కీలక కేంద్రంగా నిలిపే అవకాశముందని ఎంపీలు తెలిపారు. కేంద్రం అన్ని విధాలుగా సహకరిస్తుందన్న నమ్మకంతో వారు కేంద్ర మంత్రిని కోరారు.

# జిల్లా వ్యాప్తంగా విస్తృతంగా డ్రంక్ అండ్ డ్రైవ్ పరీక్షలు

## స్పెషల్ డ్రైవ్ నిర్వహించి మద్యం సేవించి వాహనాలు నడిపిన 48 మందిపై కేసులు నమోదు

## మద్యం సేవించి వాహనాలు నడిపితే కఠిన చర్యలు తీసుకుంటాం -జిల్లా ఎస్పీ తుషార్ డూడి





**పెన్ పవర్ బ్యూరో బాపట్ల ఆగస్టు 6**

మద్యం సేవించి వాహనాలు నడిపితే చట్టపరమైన కఠిన చర్యలు తీసుకుంటామని జిల్లా ఎస్పీ తుషార్ డూడి హెచ్చరించారు. జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు మంగళవారం రాత్రి జిల్లా వ్యాప్తంగా పోలీస్ అధికారులు స్పెషల్ డ్రైవ్ నిర్వహించి, మద్యం సేవించి వాహనాలు నడుపుతున్న వారిపై కేసులు నమోదు చేశారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ రాష్ట్ర డీజీపీ హరీష్ కుమార్ గుప్తా ఆదేశాల మేరకు రోడ్డు ప్రమాదాల నియంత్రణ, ట్రాఫిక్ ఉల్లంఘనల నివారణ చర్యలలో భాగంగా ఆగస్టు నెలలో జిల్లా వ్యాప్తంగా ప్రత్యేక ఎన్ఫోర్స్‌మెంట్ డ్రైవ్‌లు నిర్వహిస్తున్నట్టు తెలిపారు. ఈ క్రమంలో సోమ, మంగళవారాల్లో జిల్లాలోని అన్ని పోలీస్ స్టేషన్ ల పరిధిలో స్పెషల్ డ్రైవ్‌లు నిర్వహించగా, మద్యం సేవించి వాహనాలు నడుపుతున్న 48 మందిపై డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులు నమోదు చేయబడినట్టు తెలిపారు. వీరిని సంబంధిత న్యాయస్థానాలలో హాజరుపరచడం జరుగుతుందని పేర్కొన్నారు. రోడ్డు ప్రమాదాల నియంత్రణలో భాగంగా డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు నిరంతరం కొనసాగుతాయని ఎస్పీ స్పష్టం చేశారు. అలాగే, అతివేగం, హెల్మెట్ ధారణ, బ్లాక్ స్పాట్ సందర్శన వంటి వాటి పై కూడా ప్రత్యేక డ్రైవ్‌లు నిర్వహించనున్నట్లు తెలిపారు. మద్యం సేవించి వాహనాలు నడిపే వారిపట్ల కఠినంగా వ్యవహరిస్తామని, ఎలాంటి ఉపేక్ష ఉండదని స్పష్టం చేశారు.

# కానిస్టేబుల్ ఉద్యోగం సాధించిన హోంగార్డ్స్‌కు జిల్లా ఎస్పీ శుభాకాంక్షలు

## శాలువాలతో సత్కరించి అభినందించిన ఎస్పీ కంచి శ్రీనివాస రావు (ఐపీఎస్)



**పెన్ పవర్ నరసరావుపేట ప్రతినిధి ఆగస్టు 6**

ఆంధ్రప్రదేశ్ స్టేట్ లెవెల్ పోలీస్ రిక్రూట్మెంట్ బోర్డ్ నిర్వహించిన కానిస్టేబుల్ నియామక పరీక్షల్లో విజయం సాధించి, పల్నాడు జిల్లా పోలీస్ విభాగానికి చెందిన ముగ్గురు హోంగార్డ్స్ సివిల్ విభాగంలో కానిస్టేబుల్ ఉద్యోగాలు పొందారు. ఈ సందర్భంగా బుధవారం నరసరావుపేటలోని జిల్లా ఎస్పీ కార్యాలయంలో పల్నాడు జిల్లా ఎస్పీ కంచి శ్రీనివాస రావు (ఐపీఎస్) వారిని ప్రత్యేకంగా సత్కరించి, శాలువాలు కప్పి అభినందించారు. కానిస్టేబుల్ ఉద్యోగం సాధించిన హోంగార్డ్స్: పి. నగదర్, వర్కింగ్ ప్లేస్: డిప్యూటేషన్, ఫైర్ స్టేషన్, గుంటూరు, ఎస్. వెంకటేశ్వర్లు వర్కింగ్ ప్లేస్: పిడుగురాళ్ల పోలీస్ స్టేషన్ బి. నాసరయ్య, వర్కింగ్ ప్లేస్: వెల్దుర్తి పోలీస్ స్టేషన్, ఎస్పీ మాట్లాడుతూ ఈ హోంగార్డ్స్ విజయానికి కృషి, పట్టుదల మరియు ఆత్మవిశ్వాసమే ఆధారమని, హోంగార్డ్ స్థాయి నుంచి కానిస్టేబుల్ స్థాయికి ఎదగడం అనేది ఇతర హోంగార్డ్స్‌కు స్ఫూర్తిదాయకమని ఎస్పీ అన్నారు. పోలీస్ శాఖలో తపనతో పనిచేస్తే ఎలాంటి విజయానికైనా దారి ఉంటుంది అని వారు పేర్కొన్నారు. ఈ సందర్భంగా మిగతా హోంగార్డ్స్‌కి కూడా ప్రోత్సాహకరంగా మారేలా చర్యలు తీసుకోవాలని ఎస్పీ హామీ ఇచ్చారు.

# పారిశుద్ధ్య పనులు, మురుగు కాల్వల నిర్వహణ మెరుగుపరచాలి

**కమిషనర్ పీ శ్రీహరిబాబు**

**పారిశుద్ధ్య పనులు పర్యవేక్షిస్తున్న సిహెచ్ రమణ రావు**



**చిలకలూరిపేట రూరల్, పెన్ పవర్, ఆగస్టు 06**

స్థానిక పురపాలక సంఘ పరిధిలోని 1వ డివిజన్ శానిటరీ ఇనస్పెక్టర్ సిహెచ్ రమణ రావు మున్సిపల్ కమిషనర్ పీ శ్రీహరిబాబు ఆదేశాల మేరకు బుధవారం నాడు ఒకటో డివిజన్ పరిధిలోనీ బోసు రోడ్డు, చలివేంద్రం బజార్, మెయిన్ రోడ్డు, చౌత్ర సెంటర్, కోమల విలాస్ సెంటర్ , సూర్య టీ స్టాల్ ప్రాంతాలలో పారిశుధ్య పనులను పర్యవేక్షించారు. ఆయా ప్రాంతాలలో చెత్త సేకరణ, మురుగు కాల్వలను పరిశీలించి వర్ష కాలం దృష్టిలో ఉంచుకొని కాల్వల్లో నీరు పారుదలకు ఎటువంటి ఆటంకం లేకుండా చూసుకోవాలన్నారు, కాల్వల్లో మురుగు నీరు పారుదలకు చెత్త, ప్లాస్టిక్ కవర్లు, వేస్ట్ మెటీరియల్ లాంటివి ఉన్నట్లయితే సక్రమంగా శుభ్రం చేయాలని సిబ్బందికి ఆదేశించారు. వర్ష కాలం దృష్టిలో ఉంచుకొని పారిశుధ్య పనులు నిర్వహణను మెరుగు పరచాలని మున్సిపల్ కమిషనర్ పీ శ్రీహరిబాబు ఆదేశించారని. పనుల నిర్వహణలో అలసత్వం వహించిన నిర్లక్ష్యం వహించిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని శానిటేషన్ సిబ్బందికి మేస్త్రులకు సూచనలు చేశారు. వార్డుల పరిధిలో పారిశుధ్య నిర్వహణ పై ఫిర్యాదులు లేకుండా సచివాలయ సెక్రటరీలు చర్యలు తీసుకోవాలన్నారు.

## బాల కార్మికులను పనిలో పెట్టుకుంటే కఠిన చర్యలు -కమిషనర్ పులి శ్రీనివాసులు



**పెన్ పవర్, గుంటూరు, ఆగస్టు 06**

48 గంటల్లోగా జిఎంసి పరిధిలోని అనధికార కట్టడాలు, లే అవుట్స్, హోర్డింగ్స్, ట్యాప్ లు స్వచ్చందంగా తొలగించుకోవాలన్న నగర కమిషనర్ పులి శ్రీనివాసులులేకుంటే జిఎంసి సిబ్బందే తొలగించి, అందుకు అయిన ఖర్చుతో పాటు అపరాధ రుసుం కూడా భాధ్యులకు విధించబడును రోడ్లు, డ్రైన్ల ఆక్రమణదారులు కూడా తొలగించుకోకుంటే చర్యలు తప్పవన్న నగర కమిషనర్ పులి శ్రీనివాసులు బుధవారం మిర్చి యార్డ్ పరిసరాల్లో తొడిమెలు తీసే ప్రాంతాల్లో కార్మిక శాఖ అధికారులతో తనిఖీలు పెద్ద సంఖ్యలో బాల కార్మికుల గుర్తింపు, వారిని స్కూల్లో చేర్చడానికి, తల్లిదండ్రులకు అవగాహన కార్యక్రమాలు చేపడతామన్న కమిషనర్ నగరపాలక సంస్థకు ఆస్తి, ఖాళీ స్థల పన్నుల బకాయిలు వెంటనే చెల్లించాలన్న కమిషనర్.

## రైతుల సమస్యలను పరిష్కరించిన తహశీల్దారు షలీమా

**పెన్ పవర్ బ్యూరో బాపట్ల ఆగస్టు 6:**

బాపట్ల:బాపట్ల మండలం పుండ్ల గ్రామంలో గతంలో ప్రభుత్వ భూమిని 9మంది రైతులకు సాగు చేసుకునేందుకు భూమిని అందజేసి రైతులకు పట్టాలు మంజూరు చేసింది.అప్పటి నుంచి రైతులు వ్యవసాయ పనులు చేసుకుంటూ జీవిస్తున్నారు.ఇటీవల హద్దుల వద్ద రైతులకు సమస్య రావడంతో కొందరు రైతులు హద్దులు చూపించి సమస్యను పరిష్కరించాలని ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ కు వినతిపత్రం అందజేశారు. జిల్లా కలెక్టర్ వెంకట మురళి ఆదేశాలతో బాపట్ల తహసిల్దార్ సలీమా, సర్వేర్ లక్ష్మీనారాయణ సిబ్బంది పుండ్ల గ్రామంలోని రైతులకు ఇచ్చిన భూములను పరిశీలించి రైతులకు ప్రధాన సమస్య అయిన హద్దుల సమస్యను పరిష్కరించారు. రైతులకు చెందిన పొలాల హద్దు రాళ్ళు వేయించారు. రానున్న రోజుల్లో ఎటువంటి చిన్నపాటి సమస్య లేకుండా సమస్యను పరిష్కరించడంతోపాటు అధికారులకు గ్రామస్తులు ప్రత్యేక అభినందనలు తెలిపారు. తహసిల్దార్ సలీమా మాట్లాడుతూ మండల ,పట్టణ ప్రజలకు సమస్యలు ఏమైనా ఉన్నా సంబంధిత శాఖ అధికారులకు తెలియజేయాలని పేర్కొన్నారు. సమస్యలను సత్వరమే పరిష్కరిస్తామని చెప్పారు.



# రైతులు విధిగా కౌలు కార్డును పొందాలి

## ఏడిఏ బాలాజీ నాయక్ .ఏవో షేక్ మహమ్మద్







**పెన్ పవర్ ,కంభం ఆగస్టు 6**

రైతులు వ్యవసాయ సూచనలు పాటించినప్పుడే రైతుల కు మేలు జరుగుతుందని వ్యవసాయ అధికారులు తెలిపారు. కంభం మండలం లోని రావిపాడు, హజరత్ గూడెం గ్రామలో వ్యవసాయ అధికారి షేక్. మహమ్మద్ ఆధ్వర్యంలోపొలం పిలుస్తుంది కార్యక్రమం నిర్వహించడం జరిగింది. హజరత్ గూడెం గ్రామంలో జరిగిన కార్యక్రమంలో సహాయ వ్యవసాయ సంచాలకులు డి బాలాజీ నాయక్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కౌలు రైతులందరూ కౌలు కార్డులు చేయించుకుని వారు కూడా అన్నదాత సుఖీభవ పథకం ద్వారా 20 వేల రూపాయలు లబ్ధి పొందవచ్చు అని తెలియజేశారు.వ్యవసాయ అధికారి మహమ్మద్ మాట్లాడుతూ, మొక్కజొన్న పంటను సాగు చేసే రైతులు కచ్చితంగా కంపెనీల దగ్గర ఒప్పంద పత్రాలు తీసుకొని మాత్రమే సాగు చేయాలని,అలాగే ఒప్పంద పత్రంలో టన్ను రేటు, దిగుబడి రకము వంటి పూర్తి వివరాలతో తీసుకోవాలని తెలిపారు. కార్యక్రమానికి గ్రామ

# ఏలూరుపాడు పంచాయితీలో ప్రపంచ తల్లిపాల వారోత్సవం

## తల్లులకు విలువైన సూచనలు చేసిన సూపర్వైజర్ కామేశ్వరి.





**గుడ్లూరు, పెన్ పవర్, ఆగష్టు 06**

మండలంలోని ఏలూరుపాడు పంచాయతీలో ప్రపంచ తల్లిపాల వారోత్సవాలను ఉలవపాడు ప్రాజెక్ట్ సిడిపిఓ మాధవిలత ఆదేశాల మేరకు బుధవారం నిర్వహించడం జరిగినదని సూపర్వైజర్ కామేశ్వరి తెలిపారు. ఈ కార్యక్రమంలో సూపర్వైజర్ కామేశ్వరి మాట్లాడుతూ తల్లిపాలను పుట్టినగంటలో బిడ్డకు తాపడంవలన బిడ్డకు వ్యాధి నిరోధక శక్తిని పెంచుతాయని, అంతేకాకుండా బిడ్డకి పోషకాహారం అందుతుందని, బ్రెయిన్ డెవలప్ అవుతుందని అన్నారు. అలాగే బిడ్డకు అరుగుదల మెరుగ్గా ఉంటుందని, అలర్జీల నుంచి బిడ్డను కాపాడుకోవచ్చునన్నారు. పాలను ఇచ్చిన తల్లికి కూడా మానసికంగా శారీరకంగా ఆరోగ్యపరంగా బాగుంటుందని ఆరోగ్య భవితకు పునాది తల్లిపాలని. ఆర్థికంగా రక్షణ కల్పిస్తాయని, పుట్టినబిడ్డకు తల్లిపాలు రక్షణ కవచంగా పనిచేస్తాయని, తల్లి కూడా బిడ్డకు పాలు ఇవ్వడం వలన ప్రసవం నుండి త్వరగా కోలుకోవచ్చునన్నారు. భయంకరమైన క్యాన్సర్ డయాబెటిస్ లాంటి వ్యాధులు కూడా రాకుండా కాపాడతాయన్నారు. అక్కడికి వచ్చిన బాలింతలకు తల్లులకు ప్రపంచ తల్లిపాల వారోత్సవాల ప్రత్యేకతను సూపర్వైజర్ కామేశ్వరి వివరించారు. ఈ కార్యక్రమంలో సూపర్వైజర్ కామేశ్వరి. అంగన్వాడి కార్యకర్తలు పి.తిరుపతమ్మ, టీ.మాల కొండమ్మ . బి.ప్రసన్న, ఆయా పి.మాధవి. ఆశా వర్కర్. టీ.మౌనిక. ఏ.ఎన్.ఎం. యం.అనిత. ఎం.ఎల్ .హెచ్.పి. జి.పవన్ కుమార్. తల్లులు. పిల్లలు. తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు ఎమ్మెల్యే చేతుల మీదుగా నగదు

**ప్రోత్సాహం చీరాల, పెన్ పవర్, ఆగష్టు 06**

చీరాల ఈపురుపాలెం జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలలో 2024-2025 విద్యా సంవత్సరంలో ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు చేగూడి వెంకటసుబ్బయ్య సహకారంతో ఎమ్మెల్యే మాలకొండయ్య నగదు ప్రోత్సాహకాలను అందజేశారు. విద్యార్థుల అభివృద్ధికి దాతలు చేయూత అందించడం అభినందనీయమని, అన్ని దానాలలో విద్యాదానం గొప్పదని, విద్యకు ప్రతి ఒక్కరూ తోడ్పాటు అందించాలని ఈ సందర్భంగా ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు కూటమి నాయకులు పాల్గొన్నారు.



## జ్ఞానేశ్వరి అర్బన్ అండ్ రూరల్ డెవలప్మెంట్ సొసైటీ (గార్డ్స్) ఆధ్వర్యంలో హిరోషిమా డే కార్యక్రమం



**చిలకలూరిపేట రూరల్, పెన్ పవర్, ఆగస్టు 06:**

పట్టణంలోని రాగన్న పాలెంలో వున్న మాస్టర్ మైండ్ ఇంగ్లీష్ మీడియం హైస్కూల్ లో బుదవారం స్థానిక జ్ఞానేశ్వరి అర్బన్ అండ్ రూరల్ డెవలప్మెంట్ సొసైటీ (గార్డ్స్) ఆధ్వర్యంలో హిరోషిమా డే కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో ప్రముఖ సాహితీ విమర్శకులు డా.పీవీ సుబ్బారావు, జన విజ్ఞాన వేదిక రాష్ట్ర కార్యదర్శి డా.దార్ల బుజ్జిబాబు పాల్గొని మాట్లాడారు. యుద్ధవలన కలిగే అనర్థాలను వారు వివరించారు. రెండో ప్రపంచ యుద్ధం చివరి దశలో జపాన్ పై అమెరికా వేసిన న్యూక్లియర్ బాంబ్ విశేషాలను వివరించారు. మూడో ప్రపంచ యుద్ధం వచ్చే అవకాశాలు కనిపిస్తున్నాయని, ఆది వస్తే భూగోళం పూర్తిగా అంతమయ్యే అవకాశాలు ఉన్నాయన్నారు. కాబట్టి యుద్ధం రాకుండా ఉండాలంటే , ప్రపంచ దేశాలు మూకుమ్మడిగా ప్రయత్నాలు చేయాలన్నారు. చివరిగా డా.పీవీ సుబ్బారావు విద్యార్థులచే శాంతి ప్రతిజ్ఞ చేయించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు డిబేట్ పోటీ నిర్వహించి బహుమతి ప్రదానం చేయటం జరిగింది. ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ ఎండీ తమీం అహమ్మద్, ప్రిన్సిపాల్ రఫీ, సోషల్ ఉపాధ్యాయిని సామ్రాజ్యం, గార్డ్స్ సొసైటీ సభ్యులు వడ్లనా సతీష్ చంద్ర, తదితరులు పాల్గొన్నారు.

# ఫ్రెషర్స్ డే వేడుకల్లో పాల్గొన్న కదిరి పార్థసారథి

**సి ఎస్ పురం, పెన్ పవర్ ఆగస్టు 6**

మండలంలోని శీలంవారిపల్లి బిసి బాలికల వసతి గృహములో ఫ్రెషర్స్ డే వేడుకలు బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా కదిరి బాబురావు వ్యవసాయ కళాశాల సెక్రటరీ -కరస్పాండెంట్ కదిరి పార్థసారథి పాల్గొన్నారు.పార్థసారధి మాట్లాడుతూ విద్యార్దులు బాగా చదువుకొని తల్లితండ్రులకు మంచి పేరు ప్రఖ్యాతలు తీసుకురావాలని కోరారు.ఈ కార్యక్రమంలో వార్డెన్ , కెబిఆర్ వ్యవసాయ కళాశాల డీన్ డాక్టర్ పి వీరన్న గౌడ్, టి బాబురావు, మాజీ ఎంపిటిసి మూరం కాశిరెడ్డి,కళాశాల ఇంజనీర్ నిమ్మల శ్రీనివాసులు, ఇరగని మాధవ రావు,కన్నయ్య, ప్లస్ కళాశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



## ఈ- క్రాప్ నమోదు రైతులకు తప్పనిసరి- పోట్ల నరసింహారావు


**పెన్ పవర్ కారంపూడి ఆగస్టు 6**



కారంపూడి మండలంలోని అన్నీ గ్రామాల రైతులు పంట సాగుచేస్తున్న ప్రతీ ఎకరాన్ని వెంటనే ఈ-పంట లో నమోదు చేయించుకోవాలని మండల వ్యవసాయాధికారి పోట్ల నరసింహారావు తెలిపారు. ఈ సందర్భంగా వ్యవసాయ శాఖ కార్యాలయంలో బుధవారం ఆయన మాట్లాడుతూ మన గ్రామాల్లోని రైతు సేవా కేంద్రాల లోని వ్యవసాయ సహాయకులని సంప్రదించి వెంటనే ఈ-పంట లో నమోదు చేసుకోవాలని చెప్పారు. ఇప్పటి వరకు రైతులు పొలాల్లో సాగు చేస్తున్న ప్రతీ ఎకరం ప్రత్తి, వరి మరియు ఇతర పంటలన్నింటినీ వెంటనే క్రాప్ బుకింగ్ చేసుకోవాలి. ఈ-పంటలో నమోదు చేసుకుంటేనే రైతులకు పంటల భీమా వర్తిస్తుంది. పండిన పంటను అమ్ముకోవాలన్నా, పంటల నష్టం జరిగినప్పుడు పంట నష్ట పరిహారం అందాలన్నా, ప్రత్తి , వరి ధాన్యం, కందులు పంటను అమ్ముకోవాలన్నా ఖచ్చితంగా రైతులు వేసిన పంటను ఈ-పంట లో నమోదు చేసుకోవాలి.

## భారత సేవా రత్న నేషనల్ అవార్డు కు ఎంపికైన"నంబూరు"

**భట్టిప్రోలు, పెన్ పవర్ ఆగస్టు, 6**



భట్టిప్రోలు మండలం వెల్లటూరు గ్రామానికి చెందిన విశ్రాంత కళాశాల ఉద్యోగి నంబూరు నాగభూషణరావు ఈనెల 14వ తేదీన పలు అవార్డులను అందుకోనున్నారు. హైదరాబాద్ కళాభారతి లో నీతి ఆయోగ్ గవర్నమెంట్ ఆఫ్ ఇండియా వారిచే నిర్ధారించబడిన,మనం ఫౌండేషన్ వారు 79వ స్వాతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకు ని కల్చరల్ ప్రోగ్రామ్స్ జి అవార్డు కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు.ఈ కార్యక్రమంలో నంబూరు నాగభూషణరావు వివిధ రంగాలలో చేసిన సేవలను గుర్తించి ఈ సంస్థ వారు ఆయనకు "భారత సేవారత్న"నేషనల్ అవార్డు 2025, మరియు గౌరవ "డాక్టరేట్"అవార్డు 2025 అందించనున్నారు. నాగభూషణరావు గత మూడు దశాబ్దాలుగా విద్యాభివృద్ధి కొరకు మరియు వివిధ సేవా రంగాలకు ఆధ్యాత్మిక కార్యక్రమాలకు మరియు గ్రామస్థాయి నుండి మహాసభ వరకు ఆర్యవైశ్య సంఘంలో ఉన్న పలు పదవులను నిర్వహించి పలువురి మన్నన లను చూర గొ న్నారు.వాసవి క్లబ్ ను వెల్లటూరు గ్రామంలో స్థాపించి ఇంటర్నేషనల్ పదవులను అలంకరించి అన్నిట ఎన్నో అవార్డును పొందియున్నారు. అలాగే వృత్తి పరంగా మద్దుల వెంకటగిరి రావు రామా యమ్మ డిగ్రీ కళాశాలలో నాలుగు దశాబ్దాలుగా సేవలందించి కళాశాల యాజమాన్యం మరియు తోటి ఉపాధ్యాయులు, ఉద్యోగులు, ఉన్నతాధికారుల మన్నన లను పొంది ఉన్నారు. వెల్లటూరులో శ్రీ వాణి నికేతన్ ను స్థాపించి జిల్లాలోనే ప్రథమ స్థానంలో నిలిపారు. అలాగే రాష్ట్ర కళాశాల అధ్యాపకేతర,సభ్యుల, సంఘమునకు రాష్ట్రస్థాయి మెంబర్ గా మరియు ఎన్నికల అధికారిగా పదవులను అలంకరించారు. నాగభూషణరావు అవార్డులకు ఎంపికైన నేపథ్యంలో ఆయన మిత్ర బృందం, బంధువులు,పలువురు ఆయనను అభినందించారు.

